కరీంనగర్ : మునిసిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ప్రకటించడంతో అభ్యర్థులు గెలిచే వార్డుల కోసం అన్వేషిస్తున్నారు. ప్రధానంగా చైర్మన్ రేసులో ఉన్నవారు ఎట్టి పరిస్థితుల్లో గెలవాలని ఉవ్విళ్లూరుతున్నారు. వారు నివాసం ఉండే వార్డులో కాకుండా పక్క వార్డు నుంచి పోటీచేస్తే విజయావకాశాలపై ఆరాతీస్తున్నారు. వార్డులో ఉన్న పెద్దల ను కలిసి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. పట్టణంలో ఓటు ఉంటే చాలు ఏ వార్డు నుంచైనా పోటీ చేయవచ్చు. మునిసిపల్ చైర్మన్ అభ్యర్థులు వారు పోటీ చేసే వార్డుల్లోనేగాక పక్క వార్డులకు కూడా ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ జరగనుంది. కొన్ని చోట్ల ఇండిపెండెంట్‌లు కూడా సత్తాచాటే అవకాశం ఉంది. వార్డుల్లో ఎలా గెలవాలో పోలింగ్ మేనేజ్‌మెంట్ వారికి బాగా తెలుసుండటంతో మళ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గుర్తులు లేకపోవడంతో ఎవరు ఏ పార్టీ నుంచి గెలిచారో తెలియని పరిస్థితి ఉంది. గెలిచిన అభ్యర్థి తమ వాడేనంటూ అన్ని పార్టీలు ప్రచారం చేసుకున్నాయి. అయితే మునిసిపల్ ఎన్నికలకు వచ్చేసరికి పార్టీ గుర్తులతో ఉండనున్నాయి. దీంతో ఏ పార్టీ నుంచి ఎవరు గెలిచారో స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.


జాతీయ తెలుగు దినపత్రిక



ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 24-1-2026 పేజీలు : 15




# గెలిచే వార్డుల కోసం

# అన్వేషణ

వీలైతే పక్కవార్డు నుంచి చేయాలని నిర్ణయాలు

ఆ వార్డు ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్న అభ్యర్థులు



## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలి

- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్
- ధర్మపురి అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరికలు

15

కోరుట్ల,జనవరి 23 ప్రజాజ్యోతిః

మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని సీనియర్ వైద్యులు డాక్టర్ అనూప్ రావు స్వగృహంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి ప్రవీణ్, మచ్చ రాజశేఖర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రేగుంట మహేంద్ర తదితరులు బిజెపి పార్టీలో చేరారు.

## పోషకాహారం నిత్యం తీసుకోవాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ

6 లో..



## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రింటర్‌ను అందజేసిన ఎర్రం గంగనర్సయ్య

**వేములవాడ, జనవరి 23: (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండలకేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ఎర్రం గంగనర్సయ్య 15000 రూపాయల విలువగల ప్రింటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రన్సిపాల్ భార్గవి దేవి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎర్రం గంగనర్సయ్య ఎంతగానో సహకారం అందిస్తున్నారని గతంలో రెండు కంప్యూటర్లు అందించడం జరిగిందని తాజాగా ఇప్పుడు కళశాలకు నూతన ప్రింటర్ ను అందించడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఎర్రం. గంగా నర్సయ్యను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కళాశాలకు స్పీకర్ బాక్స్ లు అందించిన నేవురి చంద్రయ్య ను సన్మానించారు. కాలేజ్ కు సహకరిస్తున్న కొమిరె శంకర్ ను సన్మానించారు. స్పోర్ట్స్ సామగ్రి అందించిన పిట్టల నరేష్ కుకృతజ్ఞతలు



తెలిపారు..కళశాల ఉపాధ్యాయులు కూడా కాలేజ్ అభివృద్ధి కి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాలేజ్ లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉన్నత చదువుల కోసం కాలేజ్ అభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించి ముందుకు రావాలని కోరారు.

## కేటీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కుట్రే బీఆర్ఎస్ నేతల విమర్శ

**ముస్తాబాద్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం పూర్తిగా రాజకీయ కుట్రలో భాగమని మండల బీఆరస్ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ డైవర్షన్ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి, తమ వైఫల్యాలు దాచేందుకు ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా కేసీఆర్ సైనికుల ఆత్మస్థైర్యం తగ్గదని, కాంగ్రెస్ ప్రభుత్వ స్కాములను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆరస్ నేతలు, మాజీ



ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పాలన చేతకాకే ఇలాంటి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

## రాజకీయ అధికారంతోనే నేతకాని సామాజికవర్గ అభివృద్ధి సాధ్యం

**- జిల్లా అధ్యక్షులు గొల్లే రాజ్‌కుమార్**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** నేతకాని సమాజం రాజకీయంగా బలపడినప్పుడే ఆ వర్గానికి నిజమైన గుర్తింపు, అభివృద్ధి సాధ్యమవుతుందని నేతకాని కుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్లే రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికలను నేతకాని కులస్థులు సదవకాశంగా మలచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ పార్టీ నుంచైనా బీ--ఫామ్ పొంది పోటీ చేసే అభ్యర్థులకు జిల్లా కమిటీతో పాటు కుల సంఘం పెద్దలంతా అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రాజకీయ అధికారం ప్రజాసేవకు ఉపయోగపడే గొడుగులాంటిదని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, కులబాంధవులు ఐక్యమత్యంతో రాజకీయ రంగంలోకి రావాలని కోరారు. ఐక్యతే మహాబలమని, అందరం కలిసికట్టుగా




పోరాడితేనే అద్భుతమైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. నేతకాని జాతంతా అభ్యర్థుల వెంటే నిలిచి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నేతకాని కుల సంఘం నాయకులు బౌతు గంగాజలం, మాదాసు సుదాకర్, గొల్లే మల్లయ్య, గొల్లే సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**సుల్తానాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి పూజలతో పాటు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుభప్రదమైన శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించడం విశేషమని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. అక్షరాభ్యాసం విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని, చిన్న వయస్సులోనే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, సంస్కారాలు అలవడతాయని వారు పేర్కొన్నారు. వసంత పంచమి రోజున సరస్వతి దేవిని ప్రార్థించి అక్షరాభ్యాసం చేయడం భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తొలిసారి అక్షరాలు రాసి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## సనుగుల పాఠశాలలో ఘనంగా పరాక్రమ్ దివాస్



**వేములవాడ, జనవరి 23 (ప్రజాజ్యోతి):** చందుర్థి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివాస్?గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో అగ్నిజ్వాలలు రగిలించిన మహానాయకుడు నేతాజీ అని కొనియాడారు. 'నాకు మీ రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అనే నినాదంతో యువతను ఉద్యమంలోకి నడిపిన ఆయన, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన ద్వారా దేశభక్తి, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. నేతాజీ త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్మ, మాదవి, నవ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జయంతి మాత్రమే ఉండి వర్ధంతి లేని నేతొ నేతాజీ



**వేములవాడ, జనవరి 23 (ప్రజా జ్యోతి):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని వేములవాడ న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నేతాజీచిత్రపటానికిపూలమాలలువేసినివాళలర్పించారు. ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జయంతి మాత్రమే ఉండి వర్ధంతి లేని ఏకైక నాయకుడు నేతాజీ అని అన్నారు. 'నాకు రక్తం ఇవ్వండొ మీకు స్వేచ్ఛను ఇస్తాను' అనే నినాదంతో యువతలో దేశభక్తిని రగిలించిన మహానాయకుడని కొనియాడారు. సాయుధ పోరాటాన్ని విశ్వసించి ఆజాద్ హింద్ ఫౌజ్, ఆజాద్ హింద్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయన త్యాగాలు చిరస్మరణీయమన్నారు. నేతాజీ మరణం ఇప్పటికీ రహస్యంగానే ఉందని పేర్కొన్నారు.

## 12వ వార్డు అభివృద్ధియే నా లక్ష్యం

**పట్టణ బిజెపి నేత బత్తిని ప్రశాంత్**

**చొప్పదండి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీ 12వ వార్డు అభివృద్ధియే తన లక్ష్యమని, బిజెపి అభ్యర్థి బత్తిని కవితను గెలిపించి ప్రజలు తనను ఆశీర్వదించాలని చొప్పదండి పట్టణ మాజీ బిజెపి అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ కోరారు. వార్డులో తన ప్రచారాన్ని ప్రారంభించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో తగిన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. వార్డు ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటానని, తమ ఇంటి బిడ్డగా బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

# జనవరి 30 నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 23 (ప్రజాజ్యోతి):** జిల్లాలో మంజూరైన అన్ని ఇందిరమ్మ ఇండ్లను జనవరి 30 నాటికి వంద శాతం గ్రౌండ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.పట్టణాల్లో 1,406, గ్రామీణ ప్రాంతాల్లో 967 కలిపి మొత్తం 2,373 ఇందిరమ్మ ఇండ్లు ఇంకా మార్క్ఔట్ కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే ముగ్గులు వేసి పనులు ప్రారంభించాలని, గడువు లోపు మార్క్ఔట్ చేయని ఇండ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బేస్‌మెంట్ స్థాయి వరకు పనులు వేగంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అన్నారు.నరేగా కింద 90 రోజుల నిధులు అందుబాటులో ఉన్నందున ప్రతి ఇందిరమ్మ ఇల్లు నరేగా పరిధిలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్‌లో మరో విడత ఇండ్ల మంజూరు నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న ఇండ్లను మార్చి నాటికి పూర్తి చేయాలని, అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని సూచించారు. ఇండ్ల పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చూడాలని తెలిపారు.

# గీర్వాణి పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**చొప్పదండి, జనవరి 23 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో వసంత పంచమి ఉత్సవాన్ని యోగ టీచర్ సత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా ఈ వసంత పంచమి ఉత్సవం జరుపుకుంటామని, హిందూ సంప్రదాయాల్లో ఎంతో ముఖ్యమైన పండుగని, అక్షరాభ్యాసానికి అతి ముఖ్యమైన దినమని, పిల్లలకి అక్షరాభ్యాసము చేయిస్తే విద్యాభివృద్ధి కలుగుతుందని వివరించారు. తదనంతరం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. పంచమి సందర్భంగా ప్రవేశం పొందిన వారికి పాఠశాలలో ఉచిత ప్రవేశాలు కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ లు కోదూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల కోసం పోరాడిన మహానాయకుడు నేతాజీ

## చొప్పదండి ఎమ్మెల్యే,డి సి సి అధ్యక్షులు, మేడిపల్లి సత్యం




**కరీంనగర్ బ్యూరో, జనవరి 23(ప్రజాజ్యోతి):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని సుభాష్‌నగర్‌లో కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సాధ్యమని విశ్వసించి ఆజాద్ హింద్ ఫౌజ్?ను స్థాపించిన నేతాజీ, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ నమ్మిన సిద్ధాంతం కోసం, దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. నేతాజీ ఆశయాలు, సిద్ధాంతాలను నేటి యువత పునికి పుచ్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2. కార్యక్రమం




**గంగాధర జనవరి 23:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.అనంతరం కళాశాల పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారిని అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్ నాయకత్వంలో సుభాష్‌నగర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అత్యంత సాహసోపేతమైన, ప్రభావవంతమైన నాయకుడని కొనియాడారు. “మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను” అనే నినాదంతో యావత్ భారత యువతలో దేశభక్తిని రగిలించిన మహానాయకుడని గుర్తు చేశారు. అహింసావాదంతో పాటు సాయుధ పోరాటం కూడా స్వాతంత్ర్య సాధనకు అవసరమని విశ్వసించి ఆ దిశగా ముందడుగు వేసినవాడిగా నేతాజీని అభివర్ణించారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించి, ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేసి, సింగపూర్‌లో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధాన్ని ఆంగ్లేయులను తరిమికొట్టేందుకు సువర్ణావకాశంగా మలచుకున్న నేతాజీ త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేతాజీ మరణం ఇప్పటికీ వివాదాస్పదమేనని, ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నేటి యువత నేతాజీని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని, దేశభక్తి, త్యాగస్ఫూర్తితో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, కార్యదర్శి శివంగరి సతీష్, పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, వొల్ల తిరుపతి, మాటం నర్సింగం, కర్జాకర్ వినోద్, ఎరోళ్ళ శ్రీకాంత్, మోర మనోహర్, రాజాం మహంత కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, పిట్టా వినయ్, గాధసి సతీష్, మంథని కృష్ణ, పోగుల రాజు, సోడా బాబు, ఆనందరావు, సంపత్ రాజేష్, వేణు, రమేష్, మధుకర్, హరీష్, అంజి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్-బీజేపీ ఒక దొంగల ముఠా

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 23 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక దొంగల ముఠాగా తయారయ్యాయని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. కరీంనగర్ నగరంలోని 28వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుర్ర తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీఆరస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే పార్టీలను గుర్తించాలని, ప్రజల మధ్య ఉండే పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధికి ఏమీ చేయలేదని, బీఆరస్ ప్రభుత్వ హయాంలోనే కరీంనగర్ అభివృద్ధి జరిగిందన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం వెలవెలబోయిందని, కేబుల్ బ్రిడ్జిపై లైట్లు కూడా వెలగడం లేదని విమర్శించారు. అభివృద్ధి చేసిన బీఆరస్‌ను మర్చిపోకుండా ఓటేయాలని, మూడేళ్లలో మళ్లీ బీఆరస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీఆరస్ నేతలు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**కొనరావుపేట:జనవరి. 23(ప్రజాజ్యోతి):** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యా దేవత సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించరు అలగే చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మురళి నాయక్ ఉపాధ్యాయులు స్వప్న ,నాగరాణి ,మధుకర్ ,శ్రీధర్ ,చిరంజీవి ,అంగన్వాడి కార్యకర్త రమాదేవి ,పాల్గొన్నారు.

# అల్ఫోర్స్" విద్యా సంస్థల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు వసంత పంచమి ఒక గొప్ప పండుగని, సకల విద్యాప్రదాయిని సరస్వతి మాతను ఆరాధించడం వల్ల జ్ఞానం, వివేకం, విజయం లభిస్తాయని తెలిపారు. సరస్వతి మాత ఆరాధనతో వేదవ్యాసుడు, వాల్మీకి మహర్షి వంటి మహానుభావులు మహత్తు సాధించారని గుర్తు చేశారు. వేడుకల్లో భాగంగా అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు, పుష్పాలంకరణలు నిర్వహించగా, సరస్వతి హోమం కూడా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు కలాలు పంపిణీ చేసి, నిత్యం సరస్వతి శ్లోకాలను పఠించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన 63వ డివిజన్ బీఆరస్ నేత కర్రె రాజు**



**కరీంనగర్ టౌన్, జనవరి 23( ప్రజాజ్యోతి):** అందరం కలిసి చెయ్యి చెయ్యి కలుపుదాం.. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో రాజేందర్ రావు సమక్షంలో బీఆర?స్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రె రాజు లావణ్య దంపతులు డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కర్రె రాజు లావణ్య తో పాటు పార్టీలో చేరిన వారందరికీ రాజేంద్రరావు కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేంద్రరావు మాట్లాడుతూ రాజుకు డివిజన్లో మంచి పేరు ఆదరణ ఉందని పేర్కొన్నారు. 63వ డివిజన్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని స్పష్టం చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర?స్ పాలకులు కరీంనగర్ అభివృద్ధిని విస్మరించి భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. బీఆరస్ నేతలు కబ్జాలు దోపిడీలు దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని వందలాది కోట్లు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ ప్రజలను సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ గెలిపించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి తీరుతామని రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు అర్ష మల్లేశం మల్లికార్జున రాజేందర్ నాయకులు కర్రె లావణ్య, కర్రె బీరయ్య మల్లేశం 63వ డివిజన్ నుంచి మహిళలు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచులకు ఆయిల్ ఫామ్ పంట యొక్క ఆవశ్యకత వివరణ



**మల్యాల,జనవరి 23,ప్రజాజ్యోతి:** నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఆయిల్ ఫామ్ పంట యొక్క ఆవశ్యకతను శుక్రవారం నూకపెల్లి న్యాక్ సెంటర్లో వ్యవసాయ అధికారులు వివరించారు. గ్రామాలలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ, పంట ద్వారా రైతులకు వచ్చే లాభాలు, సబ్సిడీలు,మార్కెటింగ్ వ్యవస్థను సర్పంచులకు వివరించడం ద్వారా గ్రామాలలో ఉన్న రైతులకు అవగాహన కల్పించడంలో సహకరించాలని వ్యవసాయ అధికారులు కోరారు. జిల్లా ఉద్యానవన అధికారి జి శ్యాం ప్రసాద్ సూచన మేరకు ఉద్యానవన విస్తరణ అధికారి ఎన్ అనిల్ కుమార్ గ్రామ సర్పంచులకు వివరించారు. శిక్షణ పొందుతున్న నూతన సర్పంచులు సానుకూలంగా స్పందించడం జరిగిందని, అలాగే వారి గ్రామాలలో రైతులకు ఆయిల్ ఫామ్ పంటసాగుకు ముందుకు తీసుకెళ్లేందుకు తమ సహకారం అందిస్తామని తెలియజేసినట్లు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేత అండ



**చొప్పదండి, జనవరి 23 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణానికి చెందిన కళ్యాణపు లహరి-శ్రీనివాస్ తండ్రి సిరిసిల్లలో మరణించారు. తన తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్ సిరిసిల్లలో తన నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని ఓదార్చారు. తన వంతు సహాయంగా రెండు రైస్ బ్యాగ్ లు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలూరి ప్రసాద్ ,మైనార్టీ మండల్ అధ్యక్షుడు ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మరిమడ్ల ఉపసర్పంచ్‌వార్డు సభ్యులు



**కోనరావుపేట,జనవరి. 23(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాష ఆధ్వర్యంలో మరిమడ్ల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ శేఖర్,వార్డు సభ్యులు భాస్కర్, రాజేందర్,రమేష్, లతో పాటు 20 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ అక్కెనపల్లి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,విప్ ఆది శ్రీనివాస్ లు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని,మరిమడ్ల గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారం తీసుకొని నిధులు అడుగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని 51వ డివిజన్లో ఎస్టీ కాలనీ వాసులు సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల పోస్టర్?ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. డివిజన్లో అసంపూర్తి కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయడం, జాతరకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి బోర్ ఏర్పాటు చేయడం కోసం ఎమ్మెల్యే హామీలు ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.



## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులచే సరస్వతి పూజ, అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు వసంత పంచమి ప్రాధాన్యతను తెలియజేసే ప్రసంగాలు, గానాలు, నృత్యాలతో అలరించారు. పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సమిష్టి బాధ్యత అవసరం

**- సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్**

**రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** గ్రామ అభివృద్ధికి సమిష్టి బాధ్యత అవసరమని నాగేపల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఆమె అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సర్పంచ్ కొండవేన దివ్య మాట్లాడుతూ, నాగేపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పూర్తిగా పారదర్శకంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గ్రామ పరిశుభ్రత, పన్నుల చెల్లింపులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, వీధిదీపాల సమస్యలను సర్పంచ్ దివ్య నేరుగా గ్రామస్తుల నుంచి తెలుసుకున్నారు. ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా సీ బ్లాక్‌లో పాతుకుపోయిన చేతిపంపులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పోచమ్మవాడలో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ భవనాన్ని పూర్తి చేసే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపసర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోద్గల్ గ్రామంలో ఘనంగా నేతాజీ 129వ జయంతి వేడుకలు

**ముస్తాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** పోద్గల్ గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి ఉత్సవాలను ప్రజల విస్తృత భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ, ఉపసర్పంచ్ కోల కృష్ణ, అక్కరాజు పరుశరాములు, యువతతో పాటు గ్రామస్థులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ దేశభక్తి, త్యాగ భావనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా కొనసాగింది.



## వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన ఇద్దరు అరెస్ట్

**- బంగారు ఆభరణాలు, బైకులు స్వాధీనం- మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి**

**- పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి**



**రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తో కలిసి వివరాలను వెల్లడించారు. పాలకుర్తి మండలంలోని జె.డి నగర్ గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ కొమ్మే ప్రణయ్ (30), అలాగే టెంట్ హౌస్ డ డెకరేషన్ పనులు చేసే షేక్ సఫీయుద్దీన్ (30)లు ఇద్దరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చైన్ స్నాచింగ్?లకు పాల్పడినట్లు తెలిపారు. గత సంవత్సరం జనవరి 3న కమాన్?పూర్, రామగిరి మండలాల్లో తిరుగుతూ వృద్ధ మహిళలను లక్ష్యంగా ప్రణాళిక రూపొందించి, మరుసటి రోజు తెల్లవారుజామున రామగిరి పిఎస్ పరిధిలోని లద్నాపూర్ గ్రామం ఓసీపీ-×× ఆర్చ్ వద్ద రోడ్డుపక్కన రేకుల షెడ్డులో నిద్రిస్తున్న వృద్ధ మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడును బలవంతంగా తెంపుకుని పరారయ్యారు. అనంతరం 2025 అక్టోబర్ 05న సెంటినరీ కాలనీ వీరాంజనేయ స్వామి ఆలయ సమీపంలో బైక్?పై వెళ్తున్న మహిళ నుంచి బంగారు పుస్తెల తాడు అపహరించారు. మరల ఈ నెల 8న బేగంపేట గ్రామంలో మరో వృద్ధ మహిళపై చైన్ స్నాచింగ్‌కు ప్రయత్నించగా, వృద్ధురాలు ప్రతిఘటించగా పరారయ్యారు. ఈ మూడు సంఘటనలపై ఫిర్యాదులు అందగా దర్యాప్తు చేస్తున్న క్రమంలో చోరీ చేసిన బంగారాన్ని మహారాష్ట్రలో విక్రయించేందుకు కాళేశ్వరం వైపు వెళ్తుండగా సెంటినరీ కాలనీ వద్ద రామగిరి పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు బంగారు పుస్తెల తాళ్లు (సుమారు 41.75 గ్రాములు), బజాజ్ డిస్కవర్ బైక్, బజాజ్ పల్సర్ బైక్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు, వృద్ధులు ముఖ్యంగా తెల్లవారుజామున లేదా రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ నెంబర్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగిరి ఎస్?ఐలు టి. శ్రీనివాస్, దివ్య, ముత్తారం ఎస్?ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది ఓదెలు, బి. రాజ్?కుమార్, డి. రమేష్‌లను డీసీపీ అభినందించడంతో పాటు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గౌడ్?తో కలిసి రివార్డులు అందజేశారు.

## పీ.ఎస్.హెచ్.ఎం.ఏ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ (పీ.ఎస్.హెచ్.ఎం.ఏ) పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్?ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులుఅంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఎఫ్?ఎల్?ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా విద్యాధికారిణి శారద మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, పీ.ఎస్.హెచ్.ఎం.ఏ జిల్లా అధ్యక్షులు అత్తె రాజారాం, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్క వెంకటస్వామి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మంజులత, మహిళా కార్యదర్శి రాజమణి, జిల్లా ఆర్థిక కార్యదర్శి పులి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోట శ్రవణ్ రెడ్డి, రాష్ట్ర సంఘటన కార్యదర్శి నూతి మల్లన్న, రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యులు కర్రె మధుసూదనరెడ్డి, జిల్లా కార్యదర్శి సముద్రాల ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దుంపేటి రాజేశం, వెంకటేశం, ఉపాధ్యాయ మిత్రులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**కథలాపూర్, జనవరి 23(ప్రజాజ్యోతి):** మండలాల్లోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో సరస్వతీ దేవి విగ్రహానికి అర్చనలు అభిషేకాలు చేశారు. పోసానిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపసర్పంచ్ గడ్డం రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేసి, ఉపాధ్యాయులతో అక్షరాభ్యాసం చేయించారు. సిరికొండలో బీజేపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేసి ఆలయంలో పూజలు నిర్వహించి అక్షరాభ్యాసం చేయించారు. మండల వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో



ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే ఈ పర్వదినం సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. కార్యమంలో సర్పంచులు ఆకుల సుజాత రాజేందర్, ముదాం రవి, బత్తుల అశోక్, కోడిపెల్లి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో అర్చకుల నిరసన

**- ఆలయ ఈవో తీరుపై అసంతృప్తి**

**- ఈవో, రాజకీయ నాయకుల మధ్యలో నలిగిపోతున్న అర్చకులు**

**మల్యాల, జనవరి 23,ప్రజా జ్యోతి:**
కొండగట్టు అంజన్న ఆలయంలో ఆలయ అర్చకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వ్యవహార శైలిని నిరసిస్తూ ఆలయ ముఖద్వారం ముందు ఆలయ అర్చకులు నిరసన కు దిగారు. శుక్రవారం ఓ రాజకీయ పార్టీకి చెందిన పలువురు నాయకులు అంజన్న దర్శనానికి మూకుమ్మడిగా ఆలయంలోకి చొచ్చుకొని రావడంతో అది గమనించిన ఆలయ ఈవో ఆలయ అర్చకులను మందలించినట్లు సమాచారం. దీంతో ఆలయ అర్చకులకు ఈవో కు మధ్య వాగ్వాదం నెలకొంది. నిరసనకు దిగిన ఆలయ అర్చకులు ఆరోపణ ఇలా ఉన్నాయి. ఆలయ అర్చకులను జిల్లా స్థాయి అధికారులను ఈవో దుర్భాషలు ఆడుతున్నట్లు ఆరోపించారు. ఆయన వ్యవహార శైలి వల్ల ఆలయ అధికారులకు, ఆలయ అర్చకులకు మధ్య సమన్వయ లోపం ఏర్పడినట్లు తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన నుండి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న ఆలయ ఈవో పై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అర్చకులు కోరారు. ఆలయ అర్చకుల నిరసనలతో ఆలయ ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు స్పందించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.- **ఆలయ ఈవో రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్న ఆలయ అర్చకులు :** ఆలయ ఈవో రాజకీయ నాయకుల మధ్య ఆలయ అర్చకులు నలిగిపోతున్నారు. మేం లోకల్ అంటూ కొందరు.మేం ఆ పార్టీకి



చెందిన వాళ్ళం ఈ పార్టీకి చెందిన వాళ్ళం అంటూ మరికొందరు. అధికారుల అంటూ ఇంకొందరు. ఇలా వారి వారి హోదాను చెబుతూ స్వామి వారి దర్శనానికి ఆలయ అర్చకుల పై తీవ్ర ఒత్తిడి తీసుకురావడంతో వేరే దారి లేక స్వామివారి దర్శనం చేపించక తప్పడం లేదు. ఇది గమనించిన ఆలయ ఈవో సెక్యూరిటీ పై ఆలయ అర్చకులపై మండిపడడం షర మామూలు అయిపోయింది. అయితే లో లోపల జరుగుతున్న సమస్య ఆలయ అర్చకుల నిరసనతో బహిర్గతం కావడంతో ఆలయ ఈవో రాజకీయ నాయకుల మధ్యలో అర్చకులు నలిగిపోతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా పైరవీలకు తావు లేకుండా ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టిన ఈవో నూతన సంస్కరణలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు సమాచారం.

# ఓవర్ లోడ్ ట్రక్కుల ఆగడాలు

**- నల్లగొండలో రహదారుల ధ్వంసం ట్రక్కుల అడ్డగింపు**

**- రోడ్డుపై బైఠాయించి గ్రామస్తుల ఆందోళన**



**కొడిమ్యాల,జనవరి 23,(ప్రజాజ్యోతి):**
ఓవర్ లోడ్ ట్రక్కుల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామశివారులో గ్రానైట్ రవాణా చేస్తున్న ఓవర్‌లోడ్ ట్రక్కుల కారణంగా గ్రామ రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని,దీని వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని ఆరోపిస్తూ గురువారం రాత్రి గ్రామసర్పంచ్ మ్యాకల మాళవిక శ్రీకాంత్,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు వేములవాడ-జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ట్రక్కులను అడ్డగించారు.ఓవర్?లోడ్ వాహనాల నిత్య రాకపోకలతో రహదారులు పాడవుతున్నాయని,ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు తెలిపారు.గతంలో కూడా పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు.క్వారీ నిర్వాహకులకు పలుమార్లు విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిశాని మారుతి,గంగుల తిరుపతి,కుమారస్వామి,గుండవేని కొమురయ్య,బైరి శేఖర్,మేకల శ్రీకాంత్,మిట్ట హర్షవర్ధన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోరా జాన్సన్ ఎఎన్‌సిలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):**
వసంత పంచమి వేడుకలను ముగించుకోని కోరా జాన్సన్,ఎ.ఎన్.సి పాటశాలలో ఘనంగా నిర్వహించారు.చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రెడ్డి, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్ రెడ్డి, విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయ బ్రుంధం కలిసి జ్ఞాన సరస్వతి అమ్మవారికి పూజలు నిర్వహించారు.అనంతరం పాటశాల యాజమాన్యం కొత్తగా వచ్చిన పిల్లలకి పలకలు పెన్నులు మిటాయిలు పంచిపెట్టి అక్షరాభ్యాసం చేయించారు.. కార్యక్రమానికి విచ్చేసినా తల్లితండ్రులకి




అభినందనలు తెలియచేసి కొత్తగా చేరిన విద్యార్థులకి అమ్మవారి ఆశీస్సులు జ్ఞానం యెల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థినీ విద్యార్థులు అమ్మవారి శ్లోకాలు నృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి దగ్గర కొత్త పుస్తకాలు పెన్నులు పెట్టుకొని అమ్మవారి కృపకి పాత్రులయ్యారు.

# పోషకాహారం నిత్యం తీసుకోవాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ**

**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి జనవరి -23( ప్రజాజ్యోతి):**
టీబీ పేషెంట్లు కచ్చితంగా నిత్యం పోషకాహారం తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. అలాగే మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతి నెలా రూ. వెయ్యి సహాయం అందిస్తున్నారని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పట్టణాలు, మండలాల్లో కలిపి మొత్తం 353 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, ఐఎంఏ అధ్యక్షురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.




# సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బీసీ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్వో సుజాత పాల్గొని పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ నేతాజీ



మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని పలువురు వక్తలు కొనియాడారు. నేతాజీ జయంతి ఏర్పాటు చేయడంతో నేతాజీ సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కిట్టులు సేవాసమితి వారు కళాశాల విద్యార్థులకు అందించారు

జీవితం నేటికీ ఆదర్శ తీసుకొని ముందుకు నడవాలని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చును మరణం లేని ఏకైక వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పలువురు కొరియాడారు. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తా దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన .కళాశాల ప్రిన్సిపాల్ కుక్కల వీర ప్రభాకర్ నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు చిట్కూరు దినేష్ గౌడ్ సభ్యులు మారంవేణి రంజిత్ కుమార్ ,వరుస రాకేష్, అజ్మీరా విశ్వనాథ్ ,కామినేని వినయ్ ,మానుక రాజు ,బుర్రవీని ప్రవీణ్, శ్రీపాద విశ్వం చారి తదితరులు పాల్గొన్నారు.

# మాంసాహార జంతుగణన ప్రారంభం

**కొడిమ్యాల,జనవరి 23,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీ రేంజ్ పరిధిలో శుక్రవారం నుండి మూడు రోజుల పాటు మాంసాహార ప్రాణుల గణన కొనసాగనుందని డిఆర్వో ముషీర్ తెలిపారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ గణనలో మొదటిరోజు వివిధ రకాల మాంసాహార జంతువుల సంచారాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫర గులాం మొయినోద్దీన్,బీట్ ఆఫీసర్ అశ్విని,సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.



# మేడారం భక్తులు సురక్షితంగా గమ్యాన్ని చేరాలి

**- గోదావరిఖని ఏసీపీ మడత రమేష్**

రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :మేడారం జాతరకు వెళ్లే భక్తులు వేగంగా కాకుండా సురక్షితంగా ప్రయాణించి క్షేమంగా తమ స్వగృహాలకు చేరుకోవాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సూచించారు. మేడారం జాతర కొరకు రహదారి మరమ్మత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వాహనదారులు రహదారి పరిస్థితులను గమనిస్తూ నెమ్మదిగా ప్రయాణించాలని కోరారు. ఈ మార్గంలో రహదారి వెంబడి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని, వాటిని గమనిస్తూ అప్రమత్తంగా ప్రయాణం కొనసాగించాలని తెలిపారు. ముఖ్యంగా మూలమలుపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మేడారం జాతర సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ఎలాంటి ప్రమాదాలు లేకుండా సురక్షితంగా తిరిగి తమ ఇళ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మత్తు పానీయాలు లేదా మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు ఉందని హెచ్చరించారు. మత్తులో డ్రైవింగ్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఏసీపీ మడత రమేష్ ఈ సందర్భంగా వాహన చోదకులకు విజ్ఞప్తి చేశారు.



# ఉపాధి హామీ పనులు ప్రారంభం

కోనరావుపేట: జనవరి.23(ప్రజాజ్యోతి): కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను శుక్రవారం రోజున సర్పంచ్ అప్పల నాగభూషణం ,ఉపసర్పంచ్ కీర్తన ,ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘ ప్రతినిధులతో జీఎం సమావేశం

-రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధులతో శుక్రవారం ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులతో పాటు గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, విజయ రాఘవ పాల్గొని ఏరియాకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఓసిపి-2 విస్తరణ ప్రాజెక్టులో ప్రాజెక్ట్ అధికారి ఆఫీస్, ఇంజనీర్ ఆఫీస్, మేనేజర్ ఆఫీస్, విశ్రాంతి గది ఒకేచోట నిర్మాణం, నూతన గ్రేడర్ల కొనుగోలు, ఆర్.జి-3, ఏపీఎ ఏరియాల్లో స్క్రాప్ యార్డుల ఏర్పాటు, రహదారి మరమ్మత్తులు, ఉపరితల గనుల్లో ఓవర్‌మ్యాన్, ఫోర్‌మన్, క్యాటగిరీ టెక్నీషియన్ ఖాళీల భర్తీ, కాలనీల్లో మురుగు కాలువల పునర్నిర్మాణం, సెంటినరీ కాలనీలో జోన్--1,2,3లో పార్కుల ఏర్పాటు, విభాగాల్లో రికార్డుల భద్రత కోసం లాకర్లు, తెలంగాణ చౌరస్తా వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం వంటి పది అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఏరియా పరిధిలోని సమస్యలపై సంబంధిత అధికారుల ద్వారా వివరాలు సేకరించి పరిష్కారానికి కృషి చేస్తామని, కార్పొరేట్ పరిధిలో ఉన్న అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని జీఎంలు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ వీవీ సుధాకర్ రెడ్డి, ఎస్‌వోటు జీఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి. ఫాంటింగ్, జె. రాజశేఖర్, ఐఈడీ డిజిఎం బీటీ మురళీకృష్ణ, సివిల్ డిజిఎం బీ. రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి బీ. సుదర్శనం, అధికారులు రవిచరణ్, సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**దాత విక్రం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

ధర్మారం, జనవరి23(ప్రజాజ్యోతి న్యూస్): మండలంలోని కటికనపల్లి గ్రామానికి చెందిన ఈదుల విక్రమ్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు 20,000/- రూపాయల విలువైన క్రీడా దుస్తులు పాఠశాలకు పంపించారు. పెద్దపల్లి జిల్లా మానిటరింగ్ అధికారి పీఎం షేక్,ఎంఈఓ పి.ప్రభాకర్ లతో కలిసి ఎంపీడీవో వి.సుమలత శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత విక్రం రెడ్డిని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ అధికారి షేక్ మాట్లాడుతూ... కటికనపల్లి పాఠశాల ఇటీవల స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో పాఠశాల జిల్లా స్థాయిలో గుర్తింపు పొందాలని ఉపాధ్యాయులకు సూచించారు. క్రీడా దుస్తులు పంపించిన దాత విక్రం రెడ్డికి కటికనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీవో రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ నాయక్,కటికనపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు,కటికనపల్లి గ్రామ సర్పంచ్ చేపూరి లచ్చయ్య, ఉప సర్పంచ్ బోనగిరి అజయ్,వార్డు సభ్యులు సాయిలు,కనక లక్ష్మీ, వెంకటేశం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కంప్యూటర్,సైన్స్ ల్యాబ్‌లు ప్రారంభించిన ఎంఈఓ ప్రభాకర్

ధర్మారం జనవరి 23(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీలను ధర్మారం మండలం విద్యాధికారి పోతు ప్రభాకర్, గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. వసంత పంచమి సందర్భంగా ఒకే రోజు మూడు కార్యక్రమాలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు చక్కటి టెక్నాలజీని, జ్ఞానాన్ని, విద్యను అందిపుచ్చుకోవడానికి కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇదే పాఠశాలలో చదివి, అతి చిన్న వయసులోనే సర్పంచ్ పదవి చేపట్టి ఇక్కడికి అతిథిగా వచ్చిన సర్పంచ్ భూక్య సంగీతను ఎంఈవో అభినందించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం చింతలపల్లి ప్రీ ప్రైమరీ పాఠశాలలో యూనిఫార్మ్,షూస్, బెల్ట్స్ స్థేషనరీ సర్పంచ్ సూర రజిత వెంకటేశం,ఉపసర్పంచ్ ఖైరీ సురేష్ లతో కలిసి మండల విద్యాధికారి పి.ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్?ం కే.సత్యం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరిత, ప్రైమరీ పాఠశాల హెచ్?ం మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కవిత,కె.స్రవంతి,ఆయా కె. వెన్నెల,కె.రాజేశం,ఉపాధ్యాయులు, పల్లెదవాఖాన డాక్టర్ మాణిక్య జ్యోతి, అంగన్వాడీ టీచర్లు విజయ,స్వప్న,ఆశ వర్కర్లు మంజుల,అమృత, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్‌కు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

ధర్మారం,జనవరి 23(ప్రజా జ్యోతి): ధర్మారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న పెద్దపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ (టీఈవో) ఇంగ్లీష్ వ్యాస రచన,ఉపన్యాస పోటీలలో పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు జీ.సహస్ర, ఓ.సంజన జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనభరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 24న అనురాగ్ యూనివర్సిటీ హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపల్ ఈరవేణి రాజకుమార్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాలలో ప్రిన్సిపల్,ఆంగ్ల ఉపాధ్యాయులు శివరంజని, రాజశేఖర్,రత్నాకర్ తదితరులు అభినందించారు.




# ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, జనవరి 23 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరాలు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



# మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం



**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పియంఆర్ గ్రాండ్ హోటల్?లోశుక్రవారం జరిగిన సన్నాహక సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపాలిటీల రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చ జరిపి, మున్సిపాలిటీల ఇంచార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సమన్వయం కలిగించారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల టౌన్, జనవరి 23,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణ 3,4వార్డులలో 35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పనులను అధికారులు నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, డ్రైనేజీ వంటి కీలక రంగాల్లో జరుగుతున్న పనుల్లో జాప్యం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు క్యాదసు నవీన్,రంగు మహేష్ ఈశ్వర్ మతీన్,ప్రసాద్ గౌడ్ రాములు అశోక్,ఏఈ అనిల్ వర్క్ ఇన్స్పెక్టర్ ఉదయ్ పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాస కార్యక్రమం



**కొడిమ్యాల,జనవరి 23,(ప్రజాజ్యోతి):** వసంత పంచమిని పురస్కరించుకుని మండలంలోని పూడూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సర్పంచ్ కదారి మల్లేశం,ఉపసర్పంచ్ ఎడమలపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏగుర్ల మల్లేశం,బంగారి శారద,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,జీపీఓరజాక్,అంగన్వాడీటీచర్లువసంత,సురేఖ,పద్మ,స్నేహలత,పు ష్పలత,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# బిజెపి నేత కటకం లోకేష్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి ):** కరీంనగర్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని 25వ డివిజన్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పలక, బలపం, స్నాక్స్ అందించారు. ఈ సందర్భంగా కటకం లోకేష్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం చిన్నారులపై ఉండాలని, జ్ఞానం, విద్యను, మేధో శక్తిని ప్రసాదించాలని ఆ అమ్మవారిని వేడుకుంటున్నట్లు చెప్పారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు




**రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** స్థానిక సెంటినరీ కాలనీ ప్రగతి పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మూడేళ్లు పూర్తిచేసుకున్న చిన్నారులకు వేద పండితునిచే అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. చిన్నారులతో ఓనమాలు రాయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బుకేశవరెడ్డి మాట్లాడుతూ.. సరస్వతి దేవి అమ్మవారి ఆశీస్సులతో పాటు తల్లిదండ్రుల ఆదరణతో పిల్లలు విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్?చార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల కు ఆహ్వానం



**ధర్మారం,జనవరి 23 (ప్రజాజ్యోతి):** ధర్మారం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం నందు అసిస్టెంట్ వంట మనిషి /సహాయకురాలు పోస్టుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు మండల విద్యాధికారి పి.ప్రభాకర్ తెలిపారు.ఇ పోస్టులకు ధర్మారం మండలంలో నివసిస్తున్న 7వ తరగతి ఉత్తీర్ణత పొంది,25 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మహిళా అభ్యర్థులు తమ యొక్క బయోడేటా ఫారంతో పాటుగా ఆధార్,కులము, నివాస ధ్రువీకరణ పత్రాలు, 7వ తరగతి ఉత్తీర్ణులైన సర్టిఫికెట్ జత చేసి తెలంగాణ మోడల్ స్కూల్ వసతిగృహం కేర్ టేకర్/వార్డెన్ లకు ఉదయం10 గంటల నుండి సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

# పశువైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**కథలాపూర్, జనవరి 23(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రాన్ని సంబంధితశాఖ జిల్లా అధికారి ప్రకాష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యకేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, పశువులకు ఇస్తున్న చికిత్సలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. పశువులకు సకాలంలో టీకాలు, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రైతులు పశువులకు ఎలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే పశువైద్య కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. పశువైద్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రభుత్వం అందిస్తున్న పశు సంక్షేమ పథకాలను రైతులకు పూర్తిస్థాయిలో చేరవేయాలని సూచించారు. తనిఖీ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పోరండ్ల దివ్యశ్రీ, సిబ్బంది రాజ్ కుమార్, రసూల్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపేటలో సామూహిక అక్షరాభ్యాసం

**ఎండపల్లి జనవరి 23, ప్రజా జ్యోతి:** మండలంలోని కొత్తపేట గ్రామంలో వసంత పంచమి అలాగే సరస్వతిదేవి మాత జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి సమక్షము లో అంగన్వాడి టీచర్స్ రమాదేవి,స్వప్న,నవనీత ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం నిర్వహించడం చాలా గొప్ప విశేషం అని అన్నారు.సర్పంచ్ మహేందర్ రెడ్డి అనూష దంపతులు అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేసి అక్షరాభ్యాసం చేయించారు.ఆలయ పూజారి గణేష్ ఆచార్యులు సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోమతి,పాలకవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ బొమ్మరవేణి రాజేష్,గోపాలరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం,ఆశ వర్కర్స్, మహిళా సంఘాల ప్రతినిధులు,గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# నేతాజీ జయంతి సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ ర్యాలీ

**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల చౌరస్తా నుంచి సుభాష్ విగ్రహం వరకు జరిగిన ర్యాలీలో నేతాజీకి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ నేతాజీ ఆశయాలను కొనసాగిస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో సింహం గుర్తుతో అన్ని చోట్ల పోటీ చేసి అవకాశవాద పార్టీలను ఓడిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వసంత పంచమి వేడుకల్లో భాగంగా అక్షరాభ్యాసం

**వీణవంక, జనవరి 23 ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత హోమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది భక్తులు పాల్గొనగా, 18 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులు విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ సభ్యులు చిన్నారులకు నోట్స్, పెన్నులు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు.



విద్యా ప్రాధాన్యతను చాటేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది.

# కళాధర్ రెడ్డి చిత్రపటానికి ఉద్యమకారుల నివాళులు

**రామగిరి జనవరి 23 (ప్రజాజ్యోతి) :** సెంటినరీ కాలనీలోని అమరవీరుల స్తూపం వద్ద స్వర్గీయ తెలంగాణ ఉద్యమకారుడు కాదరి కళాధర్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాదరి కళాధర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలను నేతలు గుర్తుచేసుకుని ఆయన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, కుల సంఘాల జేఏసీ అధ్యక్షులు చెలుకల జవహర్?తో పాటు



కోరుకొప్పుల సదానందం, దేవా శీను, చిందం రాజేశ్వర్, కొండ సమ్మయ్య, ఆరెందల ప్రకాష్, తొగరి స్వామి, ఎండి అభిబ్, కొవ్వూరి బానేష్ తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ భేటీ

**కరీంనగర్ టౌన్, జనవరి 23( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు కే.వందన గౌడ్, మర్రిపల్లి చందన, గోగుల సరిత, ప్రెమలత అగర్వాల్, బి.అపర్ణ, బురక వచన్ కుమార్‌లను మైత్రీ హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో బాలల రక్షణ, హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు తగిన భద్రతా ఏర్పాట్లు ఉండాలని వారు సూచించారు. అవసరమైన సౌకర్యాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో పాఠశాలలను సందర్శించి సూచనలు



ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు నేతృత్వంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గీతా మందిరంలో ఘనంగా రాధాకృష్ణ కళ్యాణం

**ఎల్లారెడ్డి పేట, జనవరి 23( ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలోని శ్రీ గీతా మందిరంలో 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాధాకృష్ణ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజులుగా వివిధ పూజలు, హోమాలు, సుప్రభాతం, సంగీత



కచేరి, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వామివారి రథోత్సవం నిర్వహించగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి 23( ప్రజాజ్యోతి):** కరీంనగర్‌లోని కట్టారాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, మానసిక వికాసం కోసం సరస్వతి హోమం నిర్వహించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలతో కూడిన సమగ్ర విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ప్రసాద వినియోగంతో వేడుకను ముగించారు.

# సంక్షేమమే ఊపిరిగా లోకేష్ బాబు ప్రస్థానం

**- అక్కపాక తిరుపతి**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 23 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి పార్టీ శ్రేణులతో కలిసి జన్మదిన కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు మనుమడిగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమారుడిగా, నందమూరి బాలకృష్ణ మేనల్లుడిగా రాజకీయాల్లోకి వచ్చిన లోకేష్ బాబు తనదైన పనితీరుతో ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కేజీ నుంచి పీజీ వరకు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఎన్టీఆర్ మోడల్ స్కూల్స్ పర్యవేక్షకునిగా అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. అలాగే పార్టీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా కేవలం వంద రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించి వేలాది కుటుంబాలకు భరోసా ఇస్తున్నారని గుర్తు చేశారు. లోకేష్ బాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిష్ఠించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కోల కిషన్ రావు, పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి, పెరిక శ్రీనివాస్, బొంకూరు సతీష్, భూమయ్యతో పాటు జిల్లా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన 29 మందికి పది లక్షల విలువైన చెక్కులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమాలతో పాటు అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడి ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని అన్నారు.గతంలో అనేక హామీలు ఇచ్చి మోసం చేసిన బిఆర?స్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పని చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో అందరినీ అన్ని



రకాలుగా ఆదుకుంటున్నామని అన్నారు.

# జయంతే కానీ వర్ధంతి లేని వీరుడు నేతాజీ

**- ఐటీఐ కళాశాలలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు**

**పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), జనవరి 23:** జయంతే కానీ వర్ధంతి లేని వీరుడు, స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పలువురు వక్తలు కొనియాడారు. మై భారత్, సుభాష్ చంద్రబోస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో నేతాజీ జయంతి సందర్భంగా 'పరాక్రమ్ దివస్' వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీఐ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్, ట్రైనింగ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏటీసీ మాస్టర్, ట్రైనర్ శివకుమార్ హాజరై సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేతాజీ జయంతిని అధికారికంగా 'పరాక్రమ్ దివస్'గా నిర్వహిస్తారని,



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్‌ది విశిష్టమైన పాత్ర అని గుర్తు చేశారు. యువత నేతాజీ స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, యువజన సంఘాల నాయకులు మహేష్, రాహుల్, సాయికుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమయం వృథా చేయకుండా పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి**

**వీణవంక, జనవరి 23 ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులు--అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని



సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు సెల్?ఫోన్లు వాడకుండా, టీవీలు చూడకుండా చదివేలా పర్యవేక్షించాలని కోరారు. కష్టపడి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు.కళాశాల అభివృద్ధిలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ ద్వారా ల్యాబ్ మెటీరియల్ కోసం రూ.50 వేల నిధులు మంజూరు కాగా, డిజిటల్ విద్యా బోధన కోసం రెండు ఐఎఫ్?బీ ప్యానల్స్, రెండు ఐడిపి ప్యానల్స్ అందించారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కళాశాలలో డిజిటల్ బోధన మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటుందని పేర్కొంటూ, మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరిన ముషరాఫ్ తండ్రి మహమ్మద్ ఖాదర్?ను ఈ సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు ఎన్. రామ్మోహన్, అధ్యాపకులు భాస్కర్, సుమలత, కల్పన, జైపాల్ రెడ్డి, రవీందర్, కరుణ, స్వప్న, శోభన్ బాబు, బోధనేతర సిబ్బంది ఎండి జమీల్, రాజశేఖర్?తో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మారం అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలు

**కోనరావుపేట:జనవరి.23(ప్రజాజ్యోతి) :** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా ఈ వసంత పంచమి ఉత్సవం జరుగుతుందని సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజి , అన్నారు హిందూ సాంప్రదాయాల్లో ఎంతో ముఖ్యమైన పండుగని అక్షరాభ్యాసానికి అతి ముఖ్యమైన దినమని పిల్లలకు అక్షరాభ్యాసాము చేయిస్తే విద్యాభివృద్ధి కలుగుతుందని అన్నారు అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ,అరుణ్ ,విజయ్ ,గోపాల్ రావు , అంగన్వాడి టీచర్ ,ఉన్నారు



# సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలు

**కోనరావుపేట: జనవరి.23(ప్రజాజ్యోతి):** సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలు



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడైన నేతాజీ దేశ విముక్తి కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు "నాకు రక్తం ఇవ్వండి...మీకు స్వాతంత్రం ఇస్తా "అనే నినాదం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు ,మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజ్ , వార్డు సభ్యుడు ఎర్రవెల్లి విజయ్ కుమార్ , మాజీ ఎంపీటీసీ మమత మహేష్, సాసాల రాజు,కచాకాయల మహేష్ ,కనక సిద్ది రాజు ,సింగం నరేందర్ ,గణేష్ , నాగరాజు , పాల్గొన్నారు.

# అంకుసాపూర్‌లో గ్రామస్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

**తంగళ్ళపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):**తంగళ్ళపల్లి మండలం



అంకుసాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ఘనంగా ప్రారంభించారు. సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సరస్వతి మాత పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. గ్రామ పాలకవర్గ సభ్యులు,ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు సరస్వతి మాత పూజా శ్లోకాలను పఠించి విద్యాదేవిని ప్రార్థించారు. అనంతరం గ్రామస్థాయి సీఎం కప్ ఆటల పోటీలు సర్పంచ్ అచ్చ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని,శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అచ్చ శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ జగ్గాని రాజేశం,వార్డు సభ్యులు సావనపెల్లి బాలయ్య,రేగుల,క్యారం పర్శరాములు,కుర్మ రాజన్న,తుమ్మల కనకయ్య,రేగుల శీను,పెంటల ముత్తయ్య ,రొండ్ల మధు ,గర్రెపెల్లి సతీష్ ,ప్రధాన ఉపాధ్యాయుడు రాజు,పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

# దేశాయిపల్లెలో ట్రై సైకిళ్ల పంపిణి

**తంగళ్ళపల్లి జనవరి 23(ప్రజా జ్యోతి) :**తంగళ్లపల్లి మండలం



దేశాయిపల్లె గ్రామంలో పలువురు దివ్యంగులకు ట్రై సైకిళ్ళు అందజేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపధ్యక్షుడు మునిగేలా రాజు ~రాంపల్లి,దేశాయిపల్లె గ్రామాల్లో పలువురు దివ్యంగులకు ట్రై సైకిళ్ళ ఆవశ్యకతపై జిల్లా సంక్షేమ అధికారులకు తెలిపిన రాజు. మొదట గా మంజూరైనా రెండు ట్రై సైకిళ్ళను సైకిళ్లను దేశాయిపల్లె గ్రామంలో అందజేసిన నాయకులు ట్రై సైకిల్ మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగెల రాజు,హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గుగిళ్ళ భారత్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్‌సెక్రెటరీఎడ్లతిరుపతి,దేశాయిపల్లెగ్రామకాంగ్రెస్అధ్యక్షుడుగట్టుం ~జిరెడ్డి,బాలరాజు,లింగారెడ్డి,దేవయ్య,కంకణాలతిరుపతి,శ్రీనివాస్,బి,బాబు,నాగరాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లిలో కాంగ్రెస్ రచ్చబండ..ఉపాధి హామీ చట్టం నిర్వీర్యంపై నిరసన

**తంగళ్లపల్లి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. జనవరి 23న నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతు వ్యతిరేక చట్టాలు, కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ లాభాల కోసం పేదల జీవనాలతో చెలగాటం ఆడుతోందని, ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రజలు సాధించుకున్న పని హక్కును కాలరాస్తోందని ఆరోపించారు. ఈ విధానాల వల్ల గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె కె టోనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను గ్రామగ్రామాన



ఎండగట్టాలని కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్, ఆసరి బాలరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జమున-కనకరాజు

**వేములవాడ, జనవరి 23 (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మామిండ్ల జమున-కనకరాజు బిఆరస్‌లో చేరారు. బిఆర?స్ నియోజకవర్గ ఇన్?చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో చందనం శ్రీనివాస్?తో పాటు సుమారు 30 మంది యువకులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చెల్మెడ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో బిఆర?స్ జెండాఎగరడంఖాయమనిధీమావ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలోవ ాజీసెస్,డైరెక్టర్రామతీర్థపు.రాజు,మాజికౌన్సిలర్లు,నిమ్మశెట్టి.విజ య్ం,గోలి.మహేష్,సిరిగిరి.చందు,ఆంజత్పాషా,దుర్శెట్టి ప్రేమ్చారీ,బోల్గందేవరాజు యువకులు పబ్బ శ్రీకాంత్,గంగరాజు యాదవ్,బయానభరత్,దిలిప్‌యాదవ్,రోహన్,శశీ,క్రిష్ణ,సాయివర ్ణ,రాకేష్,రాజేష్,ఆరుణ్,సురేష్,నాగిశెట్టి.నారాయణ,దేవరాజు,ం



ాజయ్య,తదితరులుఉన్నారు...

# శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొందిన రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య



**గంగాధర జనవరి 23:(ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగేనా సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన సర్పంచ్లకు జనవరి 19 నుండి జనవరి 23 వరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ శిక్షణ కేంద్రంలో 5 రోజుల పాటు అధికారులు, సర్పంచులకు శిక్షణను అందించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న రంగారావు పల్లి సర్పంచ్ శంకరయ్య కు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి చేతుల మీదుగా సర్టిఫికెట్ ను అందజేశారు. రంగరావు పల్లి గ్రామాని సర్వ సుందరంగా తీర్చి దిద్దడానికి తను సిద్ధంగా ఉన్నానని, దీనికి అధికారుల సహకారం అందించాలని సర్పంచ్ వారిని కోరారు.

# పత్తిపాక అంగన్వాడీ లో అక్షరాభ్యాసం




**ధర్మారం, జనవరి 23(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం పత్తిపాక అంగన్వాడీ కేంద్రం2 లో శుక్రవారం విద్యార్థులకు వసంత పంచమి సందర్బంగా అక్షరాబ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్,వార్డుమెంబర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ చక్కని పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని ప్రతీ ఒక్కరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వినోద,ఉప సర్పంచ్ పూసాల మల్లేశం,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,గ్రామ పంచాయతీ సెక్రెటరీ తాళ్ళ కిరణ్,వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య,జిల్లాల కాంతారాజు,గాజుల మునిందర్,బూర్ల లాస్య, జోగుల లక్ష్మి కొమురయ్య,ఉపాధ్యాయులు శ్రీలత,శారదా,అరుణ శ్రీ,ఆశ కార్యకర్తలు సరిత,జలజ, ఆయా మల్లమ్మ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠమే బీజేపీ లక్ష్యం

## కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్ బ్యూరో, జనవరి 23( ప్రజాజ్యోతి):** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలపై తెలంగాణ అంతటా ఆసక్తి నెలకొందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈసారి మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యమని, అందుకు అనుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర?స్ పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కరీంనగర్?లోని ఈఎన్ గార్డెన్స్?లో జరిగిన బీజేపీ నేతల సమావేశంలో 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డి, 56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. గెలిచే అవకాశమున్న చోట పాత కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తామని, సర్వే నివేదికల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. పార్టీ కంటే ఎవరూ పెద్దవారు కాదని, కలిసికట్టుగా పనిచేసి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# క్రమశిక్షణతో చదివితే విజయం సాధ్యం

**కథలాపూర్, జనవరి 23(ప్రజాజ్యోతి):** క్రమశిక్షణతో చదివితేనే విద్యార్థులు జీవితంలో విజయం సాధించవచ్చని, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారిస్తూ సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి నారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాలమేరకు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి నారాయణ హాజరై మాట్లాడారు. విద్యార్థుల విద్యలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమయపాలన అలవాటు చేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి తగ్గించి, ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి కళాశాల అధ్యాపకులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో సాయిబాబా వార్షికోత్సవ ఆహ్వాన పత్రికల పంపిణీ

**ఎల్లారెడ్డి పేట, జనవరి 23 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామంలో శ్రీ సాయిబాబా 28వ వార్షికోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను గ్రామపంచాయతీ కార్యాలయంలో చైర్మన్ అంజిరెడ్డి, వైస్ చైర్మన్ మార్పు బాలచందర్ రెడ్డి పంపిణీ చేశారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు, గ్రామ పాలకవర్గానికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ పాల్గొనాలని చైర్మన్ కోరారు.



## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్ టౌన్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ మార్కెట్ రోడ్డు శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలి రోజు అధ్యయనోత్సవంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని కోరారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం



**రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలో వసంత పంచమి సందర్భంగా విద్యకు శ్రీకారం చుట్టే అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీలోని రాంనగర్ ప్రభుత్వ పాఠశాలతో పాటు కల్వచర్ల గ్రామ పంచాయతీలోని సమగ్ర శిశు అభివృద్ధి అంగన్‌వాడి కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. రాంనగర్ పాఠశాలలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు పిల్లలకు అక్షరాభ్యాసం చేయగా, కల్వచర్ల అంగన్?వాడి కేంద్రంలో సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి చిన్నారులతో ఓనమాలు రాయించారు. ఈ కార్యక్రమాల్లో రత్నాపూర్ ఉపసర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు ఎం. ఈశ్వరి, ఉపాధ్యాయులు, ఇన్?స్ట్రక్టర్ బి. రేఖ, వార్డు సభ్యులు మల్యాల పద్మ, కొయ్యడ పద్మ, ఆశా వర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**ఎండపల్లి, జనవరి 23, ప్రజా జ్యోతి :** మండలంలోని గుల్ల కోటలో చికిత్స పొందుతూ యువకుడు మృతి



చెందిన సంఘటన చోటుచేసుకుంది,వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ కథనం మేరకు ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం చందు (16) గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడని, తనను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చూపించిన అతని కడుపు నొప్పి తగ్గలేదని,దాంతో జీవితం పై విరక్తి చెంది సోమవారం రోజున తన క్రిమిసంహారక (గడ్డి)మందు సేవించగా,వెంటనే అతన్ని మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఆరోగ్య ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది,మృతుని తల్లి పొన్నం లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు,

# నేతాజీ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేతాజీ యూత్ ఫెస్టివల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, జనవరి 23( ప్రజాజ్యోతి):** సిరిసిల్లలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని నేతాజీ యూత్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేతాజీ జీవితం, దేశభక్తి, త్యాగాలను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చారు. అలాగే దేశభక్తిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీదర్ రావు, కరస్పాండెంట్ నాయిని జగన్మోహన్ రావు, ప్రిన్సిపాల్ రేశం శ్రీకాంత్ మాట్లాడుతూ నేతాజీని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో




పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**-అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు- చిన్న పిల్లలకు అక్షరాభ్యాసలు**

**-ఉదయం 6 గంటల నుండే అమ్మవారి దర్శనానికి లైన్లు**

**జగిత్యాల రూరల్, జనవరి 23,ప్రజాజ్యోతి :** జగిత్యాల రూరల్ నూకపెల్లి సమీపంలో సరస్వతి నగర్ లో కోలువై ఉన్న శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనమగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారి జన్మించిన దినం సందర్భంగా అమ్మవారి ని ప్రత్యేకంగా పూలంకరం చేసి భక్తులకు దర్శన భాగ్యాన్నీ కలిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ వారు విచ్చేసినటు వంటి భక్తులకు తగిన వసతులు కలిపించారు ఈ వసంత పంచమి పురస్కరించుకొని ఆలయంలో చిన్నారులకు ప్రత్యేకంగా అక్షరాభ్యాసలు, అణా ప్రాసన, సరస్వతి హోమము ను ఘనంగా నిర్వహించారు.మధ్యాహ్నం అమ్మవారి ప్రసాదంగా అన్న ప్రసాద వితరణ చేశారు ఈ అన్నప్రసాదా కార్యక్రమంలో సుమారు 9000 మందికి పైగా అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ వసంత పంచమి వేడుకలను ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మి నరసింహా శర్మ వివరిస్తూవసంత పంచమి రోజే చదువుల తల్లి సరస్వతిదేవి అవతరించినట్లు మన పురాణాలు చెబుతున్నాయి. ఈ వసంత పంచమి రోజు నుంచే వసంత కాలం ప్రారంభమవుతుందని తెలిపారు మాఘ మాసం శుక్ల పక్షం పంచమి రోజు ప్రకృతి వసంతానికి స్వాగతం పలుకుతుందని మన పురాణాల్లో పేర్కొనబడింది అని అన్నారు. వసంత పంచమి విశిష్టత గూర్చి వివరిస్తూ మాఘమాసం ఆధ్యాత్మికంగా ఎంతో శక్తివంతమైన, పవిత్రమైన మాసం. ఈ మాసంలో అనేక ముఖ్యమైన పండుగలు వస్తాయి వాటిలో వసంత పంచమి ఒకటి ఈ వసంత పంచమి రోజే చదువుల తల్లి సరస్వతి దేవి అవతరించినట్లు మన పురాణాలు చెబుతున్నాయి. ఈ వసంత పంచమి రోజు నుంచే వసంత కాలం ప్రారంభమవుతుందని కూడా చెబుతారు. మాఘ మాసం శుక్ల పక్షం పంచమి రోజు ప్రకృతి వసంతానికి స్వాగతం పలుకుతుందని మన పురాణాల్లో పేర్కొనబడింది. ఈ వసంత పంచమిని శ్రీ పంచమి అని కూడా పిలుస్తారు అని తెలిపారు.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం వసంత పంచమి పండుగ చాలా విశేషమైన ప్రాధాన్యత కలిగిన పండుగ. ఈ రోజున బ్రహ్మదేవుడి సతీమణి అయిన సరస్వతి అమ్మవారి జయంతిగా వసంత పంచమి పండుగను జరుపుకుంటాం.అయితే ఈ సంవత్సరం ఈ వసంత పంచమి పండుగ మనకు 2026 జనవరి 23వ తేదీ శుక్రవారం రోజున వచ్చింది శుక్రవారం అంటే అమ్మవారికి చాలా ఇష్టమైన రోజు ఈలా రావడం మన అదృష్టం అని అన్నారు ఆలాగే ఈ సంవస్త్రం శుక్రవారం రోజంతా కూడా పంచమి తిథి ఉంది ఈ వసంత పంచమి రోజున చాలామంది తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం వలన మంచి విద్య బుద్దులు కలుగుతాయి అని అక్షరాభ్యాసలు చెపించుకున్న వారికి తెలిపారు.అంతేకాకుండా ఈ రోజున చాలా మంది ఇళ్లలో వసంత పంచమి వ్రతం కూడా చేసుకుంటారు ఈరోజున అమ్మవారికి ఇష్టమైన చక్కెర పొంగలి, పులిహోర వంటివి మొదలైనవి నైవేద్యంగా సమర్పిస్తుంటారు అని తెలిపారు.ఇంతటి పవిత్రమైన వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదం. అందుకే



అమ్మవారి క్షేత్రంలో ఈ వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం కోసం వేలాదిగా భక్తులు తరలి వచ్చారు ఇది పిల్లలకు శుభసూచకం అని అన్నారు.అలాగే ఈరోజు కేవలం అక్షరాభ్యాసాలకు మాత్రమే కాదు కొత్త పని ప్రారంభాలకు, వ్యాపారం ప్రారంభానికి, పిల్లలకు పుట్టి వెంట్రుకలు తీయడానికి, అన్నప్రాసన చేయడానికి, నూతన గృహప్రవేశాలు వంటి అనేక శుభకార్యాలకు అత్యంత అనుకూలమైన తిథిగా పండితులు చెబుతారు. ఈరోజున సరస్వతి గుడికి వెళ్లి అమ్మవారికి పూజలు చేయడం, ఇంట్లో సరస్వతీ దేవి పూజ చేయడం, సరస్వతి మంత్రాలు చదవడం, చదువుకునే పిల్లలు మనసులో కోరికలను అమ్మవారికి చెప్పుకోవడం వల్ల సరస్వతీ దేవి అనుగ్రహం కలుగుతుందని ప్రజల విశ్వాసం.అంతే కాకుండా ఈ వసంత పంచమి రోజు ఎవరైతే సరస్వతి దేవికి పూజ చేస్తారో వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరిగి చదువులపై మనసు లగ్నం చేయగలుగుతారని మన పురాణాల్లో చెప్పబడింది. అంతేకాకుండా ఈరోజు చేసే దానాలకు కూడా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అందుకే ఈ వసంత పంచమి రోజు విద్యార్థులు పెన్నులు, బలపాలు, పుస్తకాలు, పెన్సిళ్లు వంటివి తోటి విద్యార్థులకు దానం చేస్తారు ఇలా చేయడం వలన విద్య బుద్దులు లభించి చదువులో ముందంజలో వుంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు విచ్చేసినటువంటి భక్తులకు తగిన సౌకర్యాలు కలిపించారు భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కలిపించారు. ఈ కార్యక్రమంలో నూకపెల్లి సర్పంచ్ చవలమద్ది శ్రీనివాస్,ఆలయ ఫౌండర్ చైర్మన్ బండారి కమలాకర్ మాజీ ఎమ్మెల్సీ కార్యదర్శి బండారి వేణుగోపాల్ రావు, గంగారెడ్డి, ఏలిమిల్ల సత్తయ్య, రెపల్లి హరికృష్ణ, అవారి శివకేసరిబాబు, గంప రాములు, బోనగిరి సురేష్, చకినం ప్రసాద్, బాపురెడ్డి, దశరథం, బండారి దివాకర్ రావు వొల్లపు గంగమల్లు ఏన్నంనేని కృష్ణారావు తదితరులు పాలుగొన్నారు.

# నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం

### విద్య, వైద్యం, ఆర్థిక సహకారమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు





**కోరుట్ల,జనవరి 23 ప్రజాజ్యోతిః** కోరుట్ల పట్టణంలో సేవా రంగానికి మరో మైలురాయిగా నిలిచేలా నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభమైంది. పట్టణంలోని నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, సమాజంలో విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వడమే ఈ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలు, స్కాలర్?షిప్?ల రూపంలో సహాయం అందించడంతో పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య పరంగా అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.అలాగే అత్యవసర వైద్య ఖర్చులు, మందులు, చికిత్సల కోసం సహాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య



అవగాహన కార్యక్రమాలు నిర్వహించే ప్రణాళిక ఉందని తెలిపారు. సమాజంలోని ప్రతి అవసరమున్న వ్యక్తికి నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ట్రస్ట్ సేవా కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కోరుట్ల పట్టణంలో సేవా భావంతో ముందుకు సాగుతున్న ఈ ట్రస్ట్ భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు అందిస్తుందనే ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి,సుఖేందర్, బొడ్ల రమేష్, తిప్పిరి గంగాధర్,తిప్పిరి సుమ, వినిత తదితరులు పాల్గొన్నారు

# బీర్ పూర్ మండలం అడవులలో వన్యప్రాణుల లెక్కింపు

**బీర్ పూర్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే 'ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్-2026'లో భాగంగా ధర్మపురి అటవీ రేంజ్ పరిధిలోని మంగేలా, తాళ్లధర్మారం, కండ్లపల్లి, రంగసాగర్ బీట్లలో వన్యప్రాణుల లెక్కింపు ప్రక్రియను అటవీశాఖ అధికారులు జనవరి 20న ప్రారంభించారు. ఈ సర్వే ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్ మాట్లాడుతూ, వన్యప్రాణుల గణనను అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అటవీ ప్రాంతాలలో 2 కిలోమీటర్ల మేర లైన్ సర్వే చేస్తూ సమాచారాన్ని సేకరిస్తున్నారని పేర్కొన్నారు.జంతువుల ఉనికిని గుర్తించేందుకు 5 కిలోమీటర్ల మేర సర్వే నిర్వహిస్తూ, వాటి పాదముద్రలు, విసర్జితాలు, శరీర వెంట్రుకలు, చెట్లపై గోర్ల గీతలు, నేలపై పొర్లాడిన గుర్తులను



సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన వివరాలను జియో-ట్యాగింగ్ చేస్తూ, తక్షణమే కేంద్ర ప్రభుత్వం సూచించిన 'ఎం స్ట్రైప్స్ ఎకలాజికల్' మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నారు.ఈ గణన/సర్వే కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది ప్రకాష్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, గంగారం, నవీన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, కిరణ్, బాపూరావు మరియు బేస్ క్యాంప్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య

### - జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కథలాపూర్, జనవరి 23(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. మెనూ ప్రాకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల పాఠ్యంశాల్లోని సిలబస్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి విద్యార్థులతో పాఠాలు చదివించి వారి బోధన స్థితి గతులను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక, ఇతర నైపుణ్యాల్లో కూడా రాణించాలని సూచించారు. 26వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో పాటు స్వయంగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జివాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రాము, తహసిల్దార్ వినోద్, ఎంఈఓ లోకిని శ్రీనివాస్, సర్పంచ్ గుంటుక మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### - పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల,జనవరి 23, ప్రజా జ్యోతి:** మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, నష్టపరిహార చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 56 మంది లబ్ధిదారులకు 56 లక్షల 6,496 రూపాయలు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 30 మంది లబ్ధిదారులకు 851000/- అందించారు. మల్యాల(3 ), కొడిమ్యాల (3) మండలానికి సంబంధించిన కులాంతర వివాహానికి గాను 2.50.000/- వేల చొప్పున మొత్తం 15 లక్షల రూపాయలు అందించడం జరిగింది.అదేవిధంగా గత నెలలో రామన్నపేట గ్రామానికి చెందిన గొర్రె కాపరుల గొర్రెలు చనిపోగా రెండు కుటుంబాలకు కుటుంబానికి 20 వేల చొప్పున చెక్కులు అందించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు అందించిన టీవీఎస్ జూపిటర్ వాహనాన్ని చొప్పదండి నియోజకవర్గం తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాముకి కాంగ్రెస్ నాయకుల సమక్షలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందించి శాలువతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# క్రమశిక్షణతో చదివితే విజయం సాధ్యం

**కథలాపూర్, జనవరి 23(ప్రజాజ్యోతి):** క్రమశిక్షణతో చదివితేనే విద్యార్థులు జీవితంలో విజయం సాధించవచ్చని, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారిస్తూ సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి నారాయణ పేర్కొన్నారు.



రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాలమేరకు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి నారాయణ హాజరై మాట్లాడారు. విద్యార్థుల విద్యలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమయపాలన అలవాటు చేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి తగ్గించి, ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి కళాశాల అధ్యాపకులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు

**కొడిమ్యాల,జనవరి 23,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి ధ్యాన మందిరంలో అమ్మవారికి పంచామృత అభిషేకం,పుష్పార్చన నిర్వహించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్,పాఠశాల ప్రిన్సిపాల్ విజయేంద్ర,ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల - అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

**బీర్ పూర్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధిలో కేవలం అధ్యాపకులే కాకుండా, తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. ఇంటర్ విద్యారంగంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన విప్లవాత్మక మార్పులను ఆయన తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా డిజిటల్ క్లాసుల నిర్వహణ, విద్యార్థుల హాజరు కోసం అమలు చేస్తున్న ఎఫ్. ఆర్. ఎస్ అటెండెన్స్ విధానం, మరియు కళాశాల భవన మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వినియోగం గురించి తెలియజేశారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కేవలం చదువే కాకుండా, ప్రతి వారం మూడు పీరియడ్లను క్రీడలు, యోగా మరియు ధ్యానం కోసం కేటాయించినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. దీనివల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
**పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం:** ఈ సమావేశంలో ఒక



ప్రత్యేక ఆకర్షణగా.. ఈ కళాశాలలో చదువుకుని ప్రస్తుతం వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ప్రస్తుత విద్యార్థులకు వారిని స్ఫూర్తిగా నిలపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ సలహాలను, సూచనలను పంచుకున్నారు.

# ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్,

### మధ్యాహ్న భోజన అమలు తీరుపై పర్యవేక్షణ

**ఎండపల్లి జనవరి 23 ప్రజా జ్యోతి :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మండల తహసిల్దార్ ఎ అనిల్ ఆకస్మిక తనిఖీ చేస్తూ,మధ్యాహ్న భోజన పథక అమలు తీరును పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మెనూ ప్రకారం ఆహారం పదార్థాలను పిల్లలకు అందిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని, ఉపయోగించే వస్తువుల యొక్క నాణ్యత ప్రమాణాలను, పరిసరాల పరిశుభ్రతను కూలంకషంగా పర్యవేక్షించి తమ సంతృప్తిని వ్యక్తపరచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలు అందించి వారి శారీరక అభివృద్ధికి పాటుపడాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఆర్ ఐ అన్వేష్ మండల విద్యాధికారి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ,ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ,సిఆర్పి రాజారాణి పాల్గొన్నారు.

# గూడెపు సారయ్య దంపతుల జీవితం ఆయురారోగ్యం సుఖశాంతులతో గడపాలి

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 23 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు ఆయనను ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో శు క్రవారం రోజున పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వీణ సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి.ఎంపీడీవో పూర్ణచందర్రావు. ఎంఈవోలు సిరిమల్ల మహేష్. రమేష్.



మండల పరిషత్ పర్యవేక్షకులు శ్రీధర్. సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. ఉపాధ్యాయులు. గ్రామ సెక్రెటరీ లు.మాజీ ప్రజా ప్రతినిధులు. అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు-జ్ఞాన సరస్వతి ఆలయంలో పోటెత్తిన భక్తులు

### చిన్నారులకు అక్షర శ్రీకారం

**చొప్పదండి, జనవరి 23(ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధానంలో వేద పండితులు చిన్నారులకు అక్షర శ్రీకారం చుట్టారు. ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్లు నిర్వహించారు. అనంతరం బృందాల వారీగా సామూహిక అక్షరాభ్యాసాలను



నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు అర్చకులు అర్చన నిర్వహించి వారికి ఆశీర్వచనాలను అందజేశారు. చొప్పదండి పట్టణంతో పాటు పలు జిల్లాల నుండి భక్తులు సందర్శించి అక్షరాభ్యాసాలను చేసుకున్నారు. భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి అర్చన చేసి ఆశీర్వచనాలను అందజేశారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

# మోటార్ వైరు దొంగల అరెస్టు



**జగిత్యాల రూరల్, జనవరి 23,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణ శివారు ప్రాంతమైన హస్నాబాద్ ,చలిగల్ గ్రామాల సరిహద్దులో డిమార్ట్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుకొని రైతులు ఒక షెడ్డులో ఎనిమిది క్వింటాళ్ల వరి ధాన్యాన్ని నిల్వ ఉంచగా అందులో నుండి దాదాపు 6 క్వింటల్లా వరి ధాన్యం ఎత్తుకెళ్లారు.శుక్రవారం రోజు ఉదయం రైతులు కాపు కాసి దొంగలను పట్టుకోవడం జరిగింది.వారి వద్ద దాదాపు 50 వ్యవసాయ బావి మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్ దొరికింది.గత కొన్ని రోజులుగా చలిగల్, హస్నాబాద్, ఉప్పర్ పెట్ శివారు ప్రాంతాల రైతులకు సంబంధించి 50 నుండి 100 మోటార్లు చోరీకి గురయ్యాయి..ఒక్కో వ్యవసాయ బావి మోటార్ మరియు వైరు విలువ 30 వేల వరకు ఉంటుంది దాదాపు రైతులకు లక్షలలో నష్టం జరుగుతుందని వారికి అవి అమ్మితే కేవలం వారికి వచ్చే 3000 కోసం మమ్మల్ని లక్షలలో నష్టాలపాలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.జరిగిన సంఘటనకు సంబంధించి ఈరోజు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు రైతులు పేర్కొన్నారు.

# నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్, జనవరి 23( ప్రజాజ్యోతి):**
కరీంనగర్‌లోని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో యువతను చైతన్యపరిచి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నాయకుడు నారా లోకేష్ అని ప్రశంసించారు. విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రిగా నూతన విద్యావ్యవస్థ, ఆధునిక టెక్నాలజీతో యువతకు దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 23 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో. నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వసంత పంచమి రోజున ఉచిత రక్తదానం .కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు. పూజలు చేపట్టారు .ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాస్ రెడ్డి. ధర్మేందర్ ఆర్గనైజింగ్ ట్రస్ట్ రానవేన సదయ్య నల్ల రాజిరెడ్డి. నిర్వాహకులు కొల్లూరి హరిప్రసాద్. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జనవేన సదయ్య . వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలి

**-నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ -ధర్మపురి అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరికలు**

**కోరుట్ల,జనవరి 23 ప్రజాజ్యోతిః**
మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని సీనియర్ వైద్యులు డాక్టర్ అనూప్ రావు స్వగృహంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి ప్రవీణ్, మచ్చ రాజశేఖర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రేగుంట మహీంద్ర తదితరులు బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ అరవింద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ.. ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి ప్రవీణ్ బిజెపిలో చేరడం శుభపరిణామం అన్నారు. ఆయన చేరికతో కోరుట్లలో బిజెపి మరింతగా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మున్ముందు బిజెపిలో భారీగా చేరికలు జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశ ప్రజల మనసు గెలుచుకుంటే, ఇక్కడ నిజామాబాద్ పార్లమెంట్ లో ఎంపీ ధర్మపురి అర్వింద్ కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని ప్రతి సభ్యునికి అందేలా చేస్తూ, ప్రజల మనసులు గెలుస్తున్నాడని కొనియాడారు. అందుకే ఓటర్లు బీజేపీ వైపు చూస్తున్నారని, ఇట్టి చేరికలలో దాదాపు 150 మంది పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, మాజీ అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, ఏలేటి నరేందర్ రెడ్డి,, డాక్టర్ అనూప్ రావు, బింగి వెంకటేష్, ఇట్యాల నవీన్, ఎర్ర రాజేందర్ చెట్లపెల్లి సాగర్, పోతుగంటి శ్రీనివాస్, కలాల సాయిచంద్, పెండెం గణేష్, మాడవేని నరేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, గిన్నెల శ్రీకాంత్, సుదవేణి మహేష్, ఇందూరి సత్యం, జక్కుల జగదీశ్వర్, ఉరుమాండ్ల చరణ్, బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (ప్రజా జ్యోతి):**
ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (ప్రజా జ్యోతి):**
మై భారత్ -- వరంగల్, యువజన వ్యవహారాలు ఢ క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమంలో భాగంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన 40 మంది యువతీ యువకులు ఉమ్మడి వరంగల్ జిల్లాని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు, వడ్డేపల్లి పల్ల రవీందర్ రెడ్డి భవన్?లో నిర్వహించిన యువత మధ్య పరస్పర అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ వివిధ రాష్ట్రాల సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలతో సమృద్ధిగా ఉందని, ఇలాంటి యువజన మార్పిడి కార్యక్రమాలు దేశ సమైక్యత, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. యువత దేశ భవిష్యత్తు అని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు.

# వార్డ్ మెంబర్లు సన్మానించిన కేంద్రమంత్రి

**ఎల్లారెడ్డిపేట జనవరి 23( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కన్నబోయిన ప్రకాష్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ తిమ్మాపూర్ లోని ఐదవ వార్డు సభ్యునిగా ఎన్నికైన విషయాన్ని చెప్పగా మంత్రి వార్డు మెంబర్ను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు .ప్రజా సమస్యల పైన పోరాటం చేయాలని సమస్యలు తీర్చాలని అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు చేశారు.



# సామూహిక అక్షరాభ్యాసం

**పరకాల, జనవరి 23, (ప్రజా జ్యోతి):**
వసంత పంచమిని పురస్కరించుకుని పరకాల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాఘమాసం శుద్ధ పంచమి, సరస్వతీ మాతా జన్మదినం సందర్భంగా చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో జరిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సమితి అధ్యక్షులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సాధు సర్వశం, కోశాధికారి, కార్యదర్శి చందుపట్ల చంద్రమోహన్, పాఠశాల కోశాధికారి యర్రం రామన్న, ప్రధానాచార్యులు పి. చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే మాతాజీలు, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సరస్వతీ మాత ఆశీస్సులతో విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయడం ఎంతో శుభప్రదమని వారు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా సాగింది.

# ప్రాణాలు కాపాడేందుకు ఎస్సై సిపిఆర్ అయినా దక్కని ప్రాణం

**దామెర, జనవరి 23 (ప్రజాజ్యోతి):**
ప్రాణాలు కాపాడేందుకు ఎస్సై సిపిఆర్ చేసిన ప్రాణం దక్కలేదు. ఈ హృదయ విధారకర సంఘటన హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనను చూసిన స్థానికులు చలించిపోయారు. దామెర పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం దామెర కు చెందిన భాషబోయిన రాజాలు (58) పోలీస్ స్టేషన్ సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద కూర్చుని ఉన్నాడు. పక్కనే ఉన్న వారి తో మాట్లాడుకుంటూ అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు అక్కడే విధుల్లో ఉన్న ఎస్సై కొంక అశోక్ కు సమాచారం అందించగా ఎస్సై చేరుకొని వెంటనే సిపీఆర్ చేశాడు. ప్రాణాన్ని నిలిపేందుకు తన శాయశక్తుల ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. వెంటనే 108 సిబ్బంది చేరుకొని అతన్ని పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. దీంతో ఎస్సై అశోక్ మృతదేహాన్ని తన స్వహస్తాలతో ట్రాక్టర్ లో వేసి అతని ఇంటికి చేర్చారు. ఈ సందర్భంగా ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించిన ఎస్సై అశోక్ ను స్థానికులు అభినందించారు.

# విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నుల పంపిణీ

**గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు**

**ఎల్కతుర్తి జనవరి 23 (ప్రజా జ్యోతి):**
హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు సరస్వతి జన్మదినం (వసంత పంచమి) పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వల్భాపూర్ గ్రామంలో చదువుతున్న 41 మంది విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జి, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, సరస్వతీ దేవి జ్ఞానానికి ప్రతీక అని ఆమె ఆశీస్సులతో విద్యార్థులు జ్ఞానవంతులుగా ఎదగాలని తెలిపారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, మధుర మ్మ ట్రస్టు వారు వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు బుక్కులు, పెన్నులు ఇవ్వడం అభినందనీయమని ట్రస్ట్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వెంకట సుహాసిని, శోభారాణి, పద్మలత, కళ్యాణి, రమాదేవి, అఖిల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.